క్లుప్తంగా

కేంద్ర గ్రంథాలయానికి బ్రహ్మాస్ మెటీరియల్



పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిరుద్యోగ అభ్యర్థులకు ఉపయోగపడేలా బ్రహ్మాస్ అకాడమీ వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేసినట్లు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజా తెలిపారు. గ్రంథాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి బ్రహ్మాస్ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. బ్రహ్మాస్ అకాడమీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ, డిగ్రీ కళాశాలల్లో అందజేస్తున్న వన్ రూపీ పర్ డే ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో అకాడమీ నేషనల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ సతీష్‌కుమార్, డిప్యూటీ లైబ్రేరియన్లు వి.శంకరరావు, రమణమూర్తి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం



నిత్యావసర సరకులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని రావాడ గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులను ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. ఆరు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, వంట సామగ్రి, దుస్తులు అందజేశారు. ప్రభుత్వం తరఫున పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్లె శ్రీనివాసరావు, లంక పాపారావు, లంక లక్ష్మునాయుడు, దన్నాన హరి, గొర్లె రవి, తాలాడ అప్పన్న, కిల్లారి సన్యాసినాయుడు, బోర సత్యం, బొంతు సూరి, సనపతి సత్యం, లంక రమణ తదితరులు ఉన్నారు.

308 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: గ్రామాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జే.ఆర్.పురం పంచాయతీ గరికిపాలెంలో గల సూర్య ఆస్పత్రి ఆవరణలో ఇడదాసుల విద్య, ఆరోగ్య సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాగోలు జెమ్స్ వైద్యులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 308 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, ఎంపీటీసీ పచ్చిగుళ్ల సాయిరాం, ఇడదాసుల సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు తిరుపతిరాజు, వైద్యుడు ఇడదాసుల యశ్వంత్ పాల్గొన్నారు.

భూమిపై హక్కులు కల్పించాలని వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గార: మండలంలోని కొత్తూరు– సైరిగాం పంచాయతీలో తమకున్న ఇనాం భూములపై హక్కులు కల్పించాలని రైతులు ముత్తిరెడ్డి గురునాథరావు తదితరులు కోరారు. ఈ మేరకు తహశీల్దార్‌కు మంగళవారం వినతి పత్రం అందించారు. 1956లో మాకున్న భూములను స్థానిక రైతులకు అప్పజెప్పి వేరే ప్రాంతాలకు వెళ్లామని, ఆ తర్వాత ఎటువంటి ఆదాయాన్ని రైతులు అందించడం లేదన్నారు. జీవో 310 ప్రకారం సదరు భూములపై హక్కుల కల్పించాలని కోరారు.

వ్యభిచార గృహంపై దాడులు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని ఇందిరానగర్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో వ్యభిచార గృహంపై పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. బాధితురాలితో పాటు ఆర్గనైజర్ షయ్యద్ రఫీ, ఇద్దరు విటులను పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

పూలే సేవలు చిరస్మరణీయం



శ్రీకాకుళం రూరల్: పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: సమాజంలో అసమానతలను రూపుమాపిన అసమాన యోధుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని శ్రీకాకుళం న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆగురు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, బి.వి.రమణ, పాలిశెట్టి మల్లిబాబు, వాన కృష్ణచంద్, మామిడి క్రాంతి, కె.అప్పలనాయుడు, సనపల హరి, పాడి సీతన్నాయుడు, గురజాడ లక్ష్మి, టి.ఖగేంద్రనాథ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ రాము, పైడి విశ్వేశ్వరరావు, అన్నెపు భువనేశ్వర్‌రావు, జావాన శ్రీనివాసరావు, కొండల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతీరావు పూలే నిరంతరం కృషి చేసిన మహనీయుడని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మైలపల్లి కామరాజు, గొర్లె అప్పలనాయుడు, మహంతి సత్యనారాయణ, దన్నాన సత్యం, రెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: మహాత్మా జ్యోతీరావుపూలే వర్ధంతి సందర్భంగా అన్ని ప్రభుత్వం కార్యాలయాలు, విద్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతవురిటి, జి.సిగడాం బీసీ బాలుర వసతి గృహాల్లో వార్డెన్లు గుంటుకు ప్రభాకరావు, లోలుగు నూకరాజు పూలే చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.

శ్రీకాకుళం రూరల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్లు స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే అడుగు జాడల్లోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పూలే ఆశయ సాధనకు కలసికట్టుగా కృషి చేద్దామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్ట చంద్రపతిరావు అన్నారు. నగరంలోని మహాత్మా జ్యోతి రావుపూలే పార్కులో వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నేతలు రౌతు శంకరరావు, బోయిన గోవిందరావు, కంఠ వేణు, అమిరుల్లా బేగ్, పసగాడ రామకృష్ణ, మంగరాజు, కాదుర్ల వీరస్వామి, కాయితీ వెంకటరమణ, పాలేన ప్రసాద్, అదపాక రాంబాబు, సురేంద్ర, కోరాడ హరగోపాల్, తిప్పన గాంధీ, గద్దిబోయిన కృష్ణ, అనంతరావు, విజయ లక్ష్మణ, కొరుపూరు గజపతిరావు, శ్రీనివాస్, బీసీహాస్టల్స్ వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీకాకుళం పాతబస్టాండ్: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు



రణస్థలం: జ్యోతీరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘ నాయకులు

పేదలకు భూ పట్టాల పంపిణీ



భూ పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: నిరుపేద రైతుల జీవనోపాధిని పెంపొందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాల్లోని 50 మంది పేదలకు సాగు చేసుకునేందుకు భూ పట్టాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా, పంటల బీమా అందించడంతోపాటు ప్రస్తుతం సాగు పట్టాలు పంపిణీ ఉచితంగా ఇచ్చి పేదల జీవనోపాధిని మెరుగుపరుస్తున్నామన్నారు. నాలుగు మండలాల తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దీలిప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మీసాల వెంకటరమణ, డోల వెంకటరమణ, పల్లెడ సన్యాసిరావు, మైలపల్లి కామరాజు, గొర్లె అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వమే మళ్లీ రావాలి



పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తున్న ప్రజాప్రతినిధులు

శ్రీకాకుళం రూరల్: రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గెలుపించుకుందామని వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు అన్నారు. ఇప్పిలి గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ రుప్ప దివ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్ధనరావు, సర్పంచ్ లోలుగు శ్రీనివాసరావు, ఎంపీటీసీ బాబు, కరణం శ్రీనివాసరావు, ఎంపీడీఓ రామ్మోహన్, ఈఓపీఆర్‌డీ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన



గార: బందరువానిపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న రామ్‌మనోహర్‌నాయుడు

గార: అవినీతి లేకుండా పూర్తి పారదర్శకంగా రాష్ట్రంలో పాలన సాగుతోందని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం బందరువానిపేట సచివాలయంలో ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ పథకాలు అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. కులం, మతం, ప్రాంతం అన్న భేదం లేకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. జగన్ ముఖ్యమంత్రి కావడం వల్లే అవినీతి రహిత పాలన జరుగుతోందన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: భారత సంచార నిగమ్ లిమిటెడ్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగుల సంఘ నాయకులు పి.వెంకటరావు, మాతల గోవర్ధనరావు డిమాండ్ చేశారు. జాయింట్ ఆఫ్ బీఎస్ఎన్ఎల్ యూనియన్స్ ఆలిండియా పిలుపు మేరకు మంగళవారం శ్రీకాకుళంలోని సంచార భవన్ వద్ద బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ 4జీ, 5జీ సేవలు దేశమంతటా వెంటనే ప్రారంభించాలని, ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలు వెంటనే కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు, లక్ష్మి, అరుణ, అభిమన్యు, గోపాలరావు, రాజేశ్వరరావు, ఎం.వెంకటరావు, గోవింద్, శ్రీనివాసరావు, యూ.సురేష్, ప్రసాద్, వి.మల్లేశ్వరరావు, వై.ఆదినారాయణ, ఢిల్లేశ్వరరావు, కసవయ్య, సీహెచ్.లక్ష్మి, సుధ, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయగణపతి ఆలయ వార్షికోత్సవం




ప్రత్యేక అలంకరణలో విజయగణపతి



స్వామికి పెరుగుతో అభిషేకం

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి ఆలయం 19వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పాలు, నెయ్యి, పెరుగు, పంచదార, తేనెతో అభిషేకాలు చేశారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భద్రమ్మతల్లి ఆలయంలో దీపారాధన



ప్రత్యేక అలంకరణలో భద్రమ్మతల్లి



శివలింగాకారంలో దీపారాధన

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని భద్రమ్మతల్లి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం దీపారాధన నిర్వహించారు. లింగాకారంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు. అంతకుముందు అమ్మవారి సేవకుల ఆధ్వర్యంలో ముగ్రాట్లు సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి



ట్రాక్టర్‌కు జీపీఎస్ పరికరం ఏర్పాటు చేస్తున్న అధికారులు

శ్రీకాకుళం రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే వాహనాలకు జీపీఎస్ మిషన్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి సూచించారు. మంగళవారం వప్పంగి, సింగుపురం, ఎస్ఎస్‌వలస, కిల్లిపాలెం, రాగోలు తదితర ప్రాంతాల్లో వాహనాలకు జీపీఎస్ మిషన్లు బిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశిత వాహనాల ద్వారానే పంట పొలం నుంచి ధాన్యం తరలించాలని రైతులకు సూచించారు.

కూన శ్రీనివాసరావుకు డాక్టరేట్ ప్రదానం



శ్రీనివాసరావు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలం కుశాలపురం గ్రామానికి చెందిన కూన శ్రీనివాసరావు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి మంగళవారం డాక్టరేట్ పొందారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. నానో, సైన్స్ పవర్ అంశాల్లో పరిశోధన చేశారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

కాలేజీ నిర్మాణం పూర్తిచేయాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది

శ్రీకాకుళం పాతబస్టాండ్: సింగుపురంలో నిర్మాణంలో ఉన్న గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ప్రిన్సిపాల్ కళావతమ్మ కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు వినతిపత్రం అందించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత ఏపీఎంఎస్ఐడీసీ అధికార్లతో మాట్లాడారు. రెండు.. మూడు కోట్ల రూపాయలతో ప్రాథమిక అవసరాలు పూర్తి చేసి నిర్వహణకు తగు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈలోపు రాష్ట్ర అధికార్లతో మాట్లాడి ప్రైవేట్ బిల్డింగ్‌లో నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది మీచల్ శ్రీదేవి, సునీత, బోధనేతర సిబ్బంది హనుమంతు సాయిరాం, సందీప్ పాల్గొన్నారు.

క్రీడా కిట్లు పరిశీలన



కిట్లు పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి, నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయి వరకు నిర్వహించనున్న అడుదాం ఆంధ్రా క్రీడల కిట్లు ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయానికి చేరాయి. ఈ కిట్లను ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం పరిశీలించారు. వాలీబాల్, క్రికెట్, బాల్‌బ్యాడ్మింటన్ కిట్లను గ్రామ సచివాలయాలకు అందజేయస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

శ్రీకాకుళం న్యూకాలనీ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బలగ సింహాద్రి అధ్యక్షతన మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు శ్రీనివాస్, తేజా, తిరుమల, కృష్ణ, గోవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవి బాబ్జీ, వెంకటేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దుక్క ఆదినారాయణ, డి.రాజ్‌కుమార్, రుప్ప రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి సింగారపు కృష్ణారావు, కూన అన్నయ్య పాల్గొన్నారు.

నేడు అండర్-19 క్రికెట్ జట్టు ఎంపికలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా స్కూల్‌గేమ్స్ అండర్–19 బాల బాలికల క్రికెట్ జట్ల ఎంపిక పోటీలను ఈ నెల 29న నిర్వహిస్తున్నట్టు జిల్లా అండర్–19 స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు, డీవీఈవో కోట ప్రకాశరావు, సెక్రటరీ బి.వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. పాతపట్నంలోని మహేంద్ర డిగ్రీ కళాశాల క్రీడా మైదానం వేదికగా ఉదయం 9.30 నుంచి ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 94415 69785 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

భార్య కనిపించడంలేదని ఫిర్యాదు

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా కేంద్రంలో చదువుకుంటున్న తన భార్య కనిపించడం లేదని ఓ వ్యక్తి మంగళవారం రాత్రి ఫిర్యాదు చేసినట్లు ఒకటో పట్టణ ఎస్ఐ బలివాడ గణేష్ పేర్కొన్నారు. గార మండలం లింగాలవలసకు చెందిన ఓ వ్యక్తికి చాపురంలో ఉంటున్న తన సోదరి కుమార్తెతో ఈ ఏడాది మేలో వివాహం జరిగింది. ఆమె శ్రీకాకుళంలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ నెల 27న ఎప్పట్లాగే కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు రాజారావు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న న్యాయమూర్తి హరిప్రియ

జలుమూరు: హరికృష్ణమ్మపేట ప్రశాంతమైన గ్రామమని, ఇదే సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందని కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జి సి.హరిప్రియ అన్నారు. హరికృష్ణమ్మపేట గ్రామంలో మంగళవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ప్రసంగించారు. చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ఎన్నో ఏళ్లుగా గొడవలు లేకుండా ఉండడం మంచి పరిణామం అన్నారు. చిన్నపాటి వివాదాలు వచ్చినా గ్రామ పెద్దల సమక్షంలోనే సమస్యలను పరిష్కరించుకోవడం అభినందనీయమన్నారు. భూముల కొనుగోలు విషయాల్లో న్యాయసలహాలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఆడపిల్లలు పెంపకంతోపాటు వారి చదువుల పట్ల తల్లిదండ్రుల శ్రద్ధ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి బార్ అసోసియేసన్ అధ్యక్షుడు డి.నరసింహమూర్తి, తహసీల్దార్ బి.సత్యం, ఎంపీడీఓ అప్పారావు, సీఐ బి.ప్రసాదరావు, సర్పంచ్ దుంగ స్వామిబాబు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, న్యాయవాదులు లఖినేని శ్రీనివాసరావు, పూజారి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.